# బిఎస్ఎన్ఎల్‌లో గుర్తింపు యూనియన్ మరియు కౌన్సిల్ ప్రాతినిధ్యం పై మేనేజ్‌మెంట్ ప్రతిపాదనలు

19.11.2012న అన్ని యూనియన్లతో జరిగిన చర్చలలో మేనేజ్‌మెంటు నూతన గుర్తింపు యూనియన్ ఎన్నికల విధానంపై ఈ క్రింది ప్రతిపాదనలు చేసింది.

1. గుర్తింపు యూనియన్ ఎన్నికలలో మొత్తం ఓట్లలో 50% ఓట్లు సాధించిన యూనియన్ బిఎస్ఎన్ఎల్‌లోని నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు ఏకైక గుర్తింపు యూనియన్‌గా అర్హత పొందుతుంది.
2. ఒకవేళ ఎన్నికలలో ఏ యూనియన్‌కు కూడా 50% ఓట్లు రాని పక్షంలో, కనీసం 35% ఓట్లకు పైగా సాధించిన యూనియన్‌కు 'ప్రధాన గుర్తింపు యూనియన్' అర్హత లభిస్తుంది. అయితే మెజారిటీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశ్యంతో 15% కంటే ఎక్కువ ఓట్లు సాధించిన యూనియన్‌కు 'రెండవ గుర్తింపు యూనియన్' అర్హత లభిస్తుంది.
3. గుర్తింపు యూనియన్ ఎన్నికలలో ఏ యూనియన్‌కు కనీసం 35% ఓట్లు కూడా రాని పక్షంలో అతి ఎక్కువ ఓట్లు సాధించిన మొదటి రెండు యూనియన్లకు 'సమాన హోదా కలిగిన గుర్తింపు యూనియన్ల హోదా' ఇస్తారు.
4. గుర్తింపు యూనియన్ ఎన్నికలలో కనీసం 7% ఓట్లు సాధించిన యూనియన్‌కు 'పరిమిత ట్రేడ్ యూనియన్ సౌకర్యాలు' కల్పించబడతాయి. కౌన్సిల్ సభ్యుల సంఖ్య 14గా వున్న కారణంగా కౌన్సిల్ సభ్యత్వంలో కనీసం 'ఒక సీటు' సాధించాలంటే అఖిల భారతస్థాయిలో మొత్తం ఓట్లలో 7% కంటే ఎక్కువ ఓట్లు ఆ యూనియన్ సాధించాల్సి వుంటుంది.
5. అంతేకాకుండా అఖిల భారతస్థాయిలో మొత్తం ఓట్లలో 7% ఓట్లు సాధించి ఏదైనా సర్కిల్‌లో 50% లేదా అంతకు మించిన ఓట్లు సాధించిన యూనియన్‌కు ఆయా సర్కిళ్లలో స్థానిక సమస్యల మీద మేనేజ్‌మెంటుతో చర్చించే హక్కు వుంటుంది. అఖిలభారత స్థాయిలో గుర్తింపు హోదా యూనియన్ ఆ సర్కిల్‌లో గర్తింపు యూనియన్‌గా వున్నా, 50% ఓట్లు సాధించిన యూనియన్‌కు అదనపు గుర్తింపు ఉంటుంది. అఖిల భారత గుర్తింపు యూనియన్ ఆ సర్కిళ్లలో ప్రధాన యూనియన్ హోదా కలిగి వుంటుంది.
6. అన్ని యూనియన్లకూ గుర్తింపు యూనియన్ వెరిఫికేషన్ జరిగే సమయంలో 'అప్లికెంటు యూనియన్' హోదా కలిగి వుంటాయి.
7. యూనియన్లకు కల్పించే సౌకార్యలు ఏమిటి అన్నది అనుబంధం-1లో పేర్కొనబడింది.
8. గుర్తింపు యూనియన్ ఎన్నికలలో అఖిలభారత స్థాయిలో ప్రధాన యూనియన్ గుర్తింపు పొందిన యూనియన్‌కు, మొత్తం ఓట్లలో 7% ఓట్లు సాధించిన యూనియన్‌కు కేంద్ర, రాష్ట్ర, జిల్లా కౌన్సిళ్లలో వారు సాధించిన ఓట్ల శాతానికి అనుగుణంగా సీట్ల కేటాయింపు ఉంటుంది.
9. కౌన్సిళ్లలో స్టాఫ్‌సైడ్ సెక్రటరీగా అత్యధిక ఓట్లు సాధించిన యూనియన్ నుండి, లీడర్‌గా రెండవ గుర్తింపు యూనియన్ నుండి వుండవచ్చు. లేదా ఈ విషయంలో యూనియన్లు ప్రత్యామ్నాయ విధానాన్ని సూచించవచ్చు. అయితే కౌన్సిల్‌లో చర్చించాల్సిన సమస్యల్ని సెక్రటరీ, స్టాఫ్‌సైడ్ మాత్రమే సమర్పిస్తారు.
10. అన్ని స్థాయిలలో ఒకే విధమైన కౌన్సిల్ సభ్యుల సంఖ్య ఉంచేందుకుగానూ నేషనల్ కౌన్సిల్ సభ్యుల సంఖ్యను కూడా 14గా చేయడం జరుగుతుంది.
11. ప్రస్తుతం గుర్తింపు యూనియన్లు తమతమ అలయెన్సు యూనియన్ సభ్యులను కూడా కౌన్సిళ్లలో నామినేట్ చేస్తున్నారు. ఇకపై గుర్తింపు యూనియన్ సభ్యులను మాత్రమే కౌన్సిళ్లలో నామినేట్ చేయవలసిందిగా సలహా.
12. అలాగే కౌన్సిళ్లలోని సభ్యులు సాధారణంగా ఉద్యోగంలో పనిచేస్తున్న నాన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులై వుండాలి.
13. సంస్థకు కలుగుతున్న ఆర్థికభారాన్ని దృష్టిలో వుంచుకుని యూనియన్ గుర్తింపు కాలం మూడు సంవత్సరాలుగా వుండాలని ప్రతిపాదిస్తున్నాం.
14. ఆరవ గుర్తింపు యూనియన్ ఎన్నికలు రహస్య ఓటింగు పద్ధతిలో జరిగినా, ఆపైన జరిగే ఎన్నికలు 'చెక్-ఆఫ్' విధానంలోనే జరగాలని ప్రతిపాదిస్తున్నాం. దీనిపై యూనియన్లు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు.
15. ప్రస్తుతం యూనియన్ కార్యవర్గాలలో అఖిలభారత స్థాయిలో 25, సర్కిల్ స్థాయిలో 21, జిల్లాస్థాయిలో 15 మంది వుండవచ్చు. కానీ ఇకపై అఖిలభారత యూనియన్ కార్యవర్గంలో 15, రాష్ట్ర కార్యవర్గంలో 12, జిల్లా కార్యవర్గ సభ్యులు 9 మంది వుండాలని ప్రతిపాదిస్తున్నాం.

# అనుబంధం-I
# యూనియన్లకు కల్పించబడే సౌకర్యాలు

**1) *గుర్తింపు యూనియన్ హోదాకు కల్పించే సౌకర్యాలు***

అ) నోటీసు బోర్డు.

ఆ) అమలులో వున్న విధానాలను అనుసరించి టెలిఫోను సౌకర్యం.

ఇ) అమలులో వున్న విధానాలను అనుసరించి ఇమ్యూనిటీ సౌకర్యం.

ఈ) కేంద్ర, రాష్ట్ర, జిల్లా కౌన్సిళ్లకు గుర్తింపు యూనియన్ ఎన్నికలలో వచ్చిన ఓట్ల నిష్పత్తి ఆధారంగా సభ్యుల నామినేషన్ మరియు ఆయా కౌన్సిళ్లతో సమావేశాల నిర్వహణ.

ఉ) అమలులో వున్న విధానాలను అనుసరించి స్పెషల్ కాజువల్ లీవు మంజూరు.

ఊ) ఆయా యూనియన్ల సభ్యుల నుండి జీతంలో యూనియన్ సభ్యత్వం రికవరీ.

ఎ) 'రహస్యం' అని గుర్తించబడని అన్ని ఆఫీసు ఉత్తర్వులు గుర్తింపు యూనియన్లకు అందజేయటం.

**2) *అఖిలభారత స్థాయిలో గుర్తింపు ఎన్నికలలో కనీసం 7% ఓట్లు వచ్చిన యూనియన్‌కు కల్పించే సౌకర్యాలు***

అ) ప్రస్తుత విధానాలను అనుసరించి టెలిఫోను సౌకర్యం.

ఆ) కేంద్ర, రాష్ట్ర, జిల్లా కౌన్సిళ్లకు సభ్యుల నామినేషన్, సమావేశాల నిర్వహణ.

ఇ) సంవత్సరానికి 5 రోజులకు మించకుండా స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు.

ఈ) యూనియన్ సభ్యుల నుండి జీతంలో యూనియన్ సభ్యత్వం రికవరీ.

**3) *ఆయా సర్కిళ్లలో 50% పైగా ఓట్లు సాధించిన యూనియన్‌కు కల్పించే సౌకర్యాలు***

అ) నోటీసు బోర్డు.

ఆ) ప్రస్తుత విధానాలను అనుసరించి టెలిఫోను సౌకర్యం.

ఇ) మేనేజ్‌మెంటుతో ఇన్‌ఫార్మల్ మీటింగు.

ఈ) యూనియన్ సభ్యుల నుండి జీతంలో సభ్యత్వం రికవరీ.

ఉ) సంవత్సరానికి 5 స్పెషల్ క్యాజువల్ లీవుల మంజూరు.

**4) *యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికలు జరిగే సమయంలో అప్లికెంట్ యూనియన్లకు ఉండే సౌకర్యాలు***

అ) నోటీసు బోర్డు.

ఆ) టెలిఫోను సౌకర్యం.

ఇ) విధానాలకు లోబడి ఇమ్యూనిటీ బదిలీ సౌకర్యం.

ఈ) విధానాలను అనుసరించి నిష్పత్తి కాలానికి స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరు.

ఉ) వెరిఫికేషన్ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై మాత్రం అన్ని స్థాయిలలో మేనేజ్‌మెంటుతో మీటింగులు.

## అనుబంధం-2

# కౌన్సిళ్లలో గుర్తింపు యూనియన్లకు మరియు జాతీయస్థాయిలో 7% ఓట్లు సాధించిన యూనియన్లకు నామినేషన్ విధానం

నేషనల్ కౌన్సిల్, సర్కిల్ కౌన్సిల్, జిల్లా కౌన్సిళ్లలో అఖిల భారత స్థాయిలో వచ్చిన ఓట్లు ఆధారంగా ఓట్ల నిష్పత్తిలో కౌన్సిల్ సభ్యులను నామినేట్ చేస్తారు. జాతీయస్థాయిలో 7% ఓట్లు వచ్చిన యూనియన్‌కు కూడా కౌన్సిల్ నామినేషన్ వుంటుంది. 7% ఓట్లు వచ్చినవారికి కౌన్సిళ్లలో కనీసం ఒక సీటు నామినేట్ చేసే సౌకర్యం వుంటుంది.

***ఉదాహరణ-1***

| యూనియన్ పేరు | యూనియన్ 'X' | యూనియన్ 'Y' | యూనియన్ 'Z' |
|---|---|---|---|
| మొత్తం గుర్తింపు ఎన్నికలలో వచ్చిన ఓట్ల శాతం | 46.57% | 34.96% | 7.38% |
| పోలైన ఓట్లలో వచ్చిన ఓట్ల శాతం | 52.37% | 39.32% | 8.30% |
| కౌన్సిళ్లలో సీట్లు | 7 | 5 | 1 |
| 7% ఓట్లకు ఒక సీటు చొప్పున లెక్క వేయగా మిగిలిన ఓట్ల శాతం | 3.37% | 4.32% | 1.30% |
| కౌన్సిళ్లలోని సీట్లు | 7 | 6 | 1 |

***ఉదాహరణ-2***

| యూనియన్ పేరు | యూనియన్ 'X' | యూనియన్ 'Y' | యూనియన్ 'Z' |
|---|---|---|---|
| గుర్తింపు ఎన్నికలలో మొత్తం ఓట్లలో వచ్చిన ఓట్ల శాతం | 43.3% | 40.9% | 13.1% |
| పోలైన ఓట్లలో వచ్చిన ఓట్ల శాతం | 44.50% | 42.03% | 13.46% |
| కౌన్సిళ్లలో సీట్లు | 6 | 6 | 1 |
| 7% ఓట్లకు ఒక సీటు చొప్పున లెక్కవేయగా మిగిలిన ఓట్ల శాతం | 2.50% | 0.03% | 6.46% |
| కౌన్సిళ్లలో సీట్లు | 6 | 6 | 2 |